జగనన్న గోరుముద్ద విద్యార్థులకు వరం: డీఈఓ

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: జగనన్న గోరుముద్ద విద్యార్థులకు వరమని డిఇఓ శ్రీరాం పురుషోత్తం అన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆయన స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల కు నిర్వహిస్తున్న హెమోగ్లోబిన్ పరీక్షలు వారికి అందజేస్తున్న ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల గురించి విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. వైద్య శాఖ సిబ్బంది తో సమన్వయం చేసుకుని విద్యార్థులం దరికీ హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అలాగే భవిత కేంద్రం లో దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు వారి సామర్థ్యాలను పరిశీలించారు.

వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర -రామసముద్రం: మండలము లోని రాగి మాకులపల్లి పంచాయితీ ఆర్ కొత్తూరు గ్రామం లో నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. అర్చకులు మంజ నాథ స్వామి వారిని ప్రత్యేకంగా అలంక రించి పూజలు అర్యనలు అభిషేకాలు చేశారు. గ్రామస్తులు భక్తులు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు చుట్టుప్రక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కలు తీర్చుకున్నారు.

వైసీపీ కౌన్సిలర్ ధర్నా

విశాలాంధ్ర- మదనపల్లి: మునిసిపల్ కమిషనర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్బంగా కార్యాలయం లోని రాకపోకలకు అడ్డంకిగా వున్నారని స్థానిక వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ముబీనా సలీం లు మాట్లాడుతూ మునిసిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని డిమాం డ్ చేశారు. అలాగే తమవార్డు లో ప్రజలు , ముస్లిం మైనార్టీల మనోభా వాలను దెబ్బతిస్తూ నిలిపి వేసిన రోడ్డులను పనిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వన్ టౌన్ ఎస్. ఐ. హరిహర ప్రసాద్ ఆందోళన చేస్తున్న కౌన్సిలర్ ను అరెస్టు చేయడం జరిగింది.

పన్నుల వసూలు కేంద్రం మార్పు: కమిషనరు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో అన్ని రకాల పన్ను లను చెల్లించే కేంద్రం మార్పు చేసి నట్లు మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇది వరకు పట్టణ ప్రజల సౌకర్యార్థం శ్రీరామా థియేటర్ రోడ్డులో పన్నుల కౌంటరు ఏర్పాటు చేశామన్నారు. ఈ కౌంటరును ఇప్పుడు మున్సిపల్ కార్యాల యంలోకి మార్పు చేశామన్నారు. పట్టణ పరిధిలోని గృహ యజమా నులు, వ్యాపారులు తదితరులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సచివాల యం నందు ఆస్తి,నీటి పపన్ను ఇతర అన్ని రకాల పనులను వసూలు చేస్తామ్నారు. కావున శ్రీరామా థియేటర్ రోడ్డులోని పన్నులు వసూలు చేసు కౌంటరు మూసివేసి పురపాలక కార్యాలయం నందు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఆయా పరిధిలోని సచివాలయం నుండు పన్ను లు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తాం

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగు రోళ్లపల్లె పంచాయతీలో గ్రామాల వారీగా ఇంటింటికి వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలని, 18సంవత్స రాలు నిండిన యువతీ, యువకులు కూడ ఓటు హక్కు కల్పిస్తాం, ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి ఓట్లు పరిశీలన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మైదుకూరు నియోజికవర్గం లోని ప్రతి గ్రామాలలో ఇంచార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగానే పలుగురోళ్లపల్లె పంచాయతీలోని బూత్ నెంబర్ 256ఎర్రంపల్లి గ్రామంలో పర్యటించి ఓటర్ల జాబితా నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పురుషులు 665, స్త్రీలు 329 వారికి ఆధార్ లింక్ చేయడం జరిగిందని బీఎల్‌ఓ ద్వారా యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్ పక్కాగా పరిశీలన చేసి కొన్ని ఓట్లను తొలగించడం జరిగిందన్నారు. కొన్ని ఓట్లు ఆధార్ లింక్ కాకపోవడం బయట ఉన్న వారికి గుర్తించడం జరిగిందని, డబుల్ ఎంట్రీ జరిగాయని వారు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను పరిశీలన కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ యూనిట్ ఇంచార్జ్ బసిరెడ్డి దుగ్గిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, బీఎల్‌ఓ సుధాకర్, బూతు ఇంచార్జ్ ఏసుదాసు, వీరయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో భారీ చోరీ

విశాలాంధ్ర -రామసముద్రం: మండ లంలోని నారిగానపల్లి గ్రామం లో వెలసిన శ్రీ గంగమ్మ ఆలయంలో ఆది వారం రాత్రి గుర్తుతెలి యని దుండగు లు భారీ చోరీ పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు సోమవారం రామసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఆలయ ద్వారం ఇనుప గేటు ధ్వంసం చేసి అమ్మవారి హుండీ లో నగదు అమ్మవారి మెడలో గొలుసు ముక్కుపుడకలు దోచుకెళ్లినట్లు చెప్పారు. అంతేకాకుండా ఆలయం లో బీరువాలో నగదు దుస్తులు చోరీకి గురైనట్లు పేర్కొన్నారు. సుమారుగా 3 లక్షల రూపాయలకు పైగా చోరీ జరిగినట్లు చెప్పారు గతంలో మండలంలోని మాలేనాథ పంచాయతీ మూగ ఎరప్ప ల్లిలో వెలసిన పటాలమ్మ అలాగే మినీకి పంచాయతీలోని పనమరెడ్డిపల్లి వద్ద ముదుగురు గుట్టలో వెలిసిన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలోనూ చోరీలు జరిగాయి. ఇప్పటికీ నిందితులను పట్టుకోలేదని చోరీకి గురైన నగదు అమ్మవారి నగలు ఇంతవరకు తిరిగి రికవరీ కాలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. రెండు సంవత్సరాల తరువాత మళ్లీ ఆలయాలలో చోరీలు ప్రారంభం కావడంతో భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సంబటూరులో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని సంబటూరు గ్రామ పంచాయతీలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసినభవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం యువ నాయకుడు పుత్తా చైతన్య రెడ్డి హాజరయ్యారు.ఎ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు లో ప్రవేశ పెట్టిన నూతన పథకాలను ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలు పలకరిస్తూ తెలుగు దేశం ప్రవేశ పెడుతున్న పథకాలను వివరించారు. అంతకుముందే గ్రామ పెద్దలు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్బాషా మాజీ ఆరోగ్య కేంద్రం చైర్మన్ జంపాల నరసింహారెడ్డి పుత్తా ఎల్లారెడ్డి కంకర సుబ్బారెడ్డి గ్రామ సర్పంచ్ టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టులో..

విలీనమైన రెండు సెక్టార్లను యథావిధిగా కొనసాగించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని ఏఐటీయూసీ ఆఫీస్‌లో విలేకరుల సమావేశం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్‌లో వివిధ జిల్లాలలో ప్రాజెక్టుల రీ ఆర్గనైజేషన్ జరిగింది. అందులో భాగంగా వైయస్సార్ కడప జిల్లాలో కూడా ప్రాజెక్టుల రి ఆర్గనైజేషన్‌లో భాగంగా వివిధ సెక్టార్లు వివిధ ప్రాజెక్టులలో విలీనం చేయబడినవి. అందులో భాగంగా ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టులో ప్రొద్దుటూరు రూరల్ ప్రాజెక్టు నుండి రెండు సెక్టార్లు విలీనం చేయబడినవి.జిల్లాలో అనేక ప్రాజెక్టులలో విలీనమైన సెక్టార్లను యధావిధిగా ఆ సెక్టార్లను కొనసాగించబడినవి. కానీ ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టులో ప్రొద్దుటూరు సిడిపిఓ విలీనమైన సెక్టార్లను యధావిధిగా కొనసాగించకుండా వాటిని విచ్ఛిన్నం చేసి ఒకే సచివాలయ పరిధిలోని కార్యకర్తలను వివిధ సచివాలయాలకు విభజన చేయడం జరిగింది. అందువలన అంగన్వాడీ కార్యకర్తలు అదే సెంటర్లలో పనిచేసినప్పటికీ రిపోర్ట్స్ వివిధ రకాల యాప్‌ల ద్వారా ఇవ్వవలసిన రిపోర్ట్స్, హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా జరిగేటువంటిది సర్వేలు రిపోర్టులు ఇవ్వాలంటే అంగన్వాడీ కార్యకర్తలుచాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. ఒకే సచివాలయ పరిధిలో పనిచేసే కార్యకర్తలు అదే సెక్టర్లో ఉండడం వలన హెల్త్ డిపార్ట్మెంట్ వారిచే సమన్వయము ఒకే సచివాలయంలో పనిచేసేటువంటి అంగన్వాడీ కార్యకర్తల మధ్య సమన్వయము రిపోర్టులు సమగ్రంగా ఇచ్చేందుకు వీలవుతుంది కానిపక్షంలో కార్యకర్తల మధ్య సమన్వయము లేక మరియు హెల్త్ డిపార్ట్మెంటు ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల మధ్య సమన్వయము కొరవడడం వలన సమస్యలు ఏర్పడుతున్నవి. అందువల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటూ అర్బన్ సిటీపివోకి విన్నవించినా ఫలితం లేక కార్యకర్తలు మానసిక క్షోభకు గురవుతున్నారు. ఈ విషయమై ప్రొద్దుటూరు అర్బన్ సిడిపిఓని గత నాలుగు నెలల నుండి పై సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి కాబట్టి ఆ సెక్టార్లను విచ్ఛిన్నం చేయకుండా యధావిధిగా కొనసాగించి క్రింది స్థాయిలో ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలని అనేకమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టు సిడిపిఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మనోవేదనకు గురిచేస్తున్నారు. జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌ని కూడా రెండు నెలలుగా విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కాలయాపన చేస్తూ కాలం గడుపుతున్నారే తప్ప సమస్యను పరిష్కరించడంలో కృషి చేయడం లేదు. కావున జిల్లా కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకొని జిల్లాలో రీఆర్గనైజేషన్లో భాగంగా విలీనమైన సెక్టార్లను ఏ విధంగా యధావిధంగా కొనసాగించారో అదే పద్ధతిలో ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టులో కూడా జరిగేటట్లు చూసి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లేనియెడల పొద్దుటూరు అర్బన్ సి డి పి ఓ సెక్టార్లను విచ్ఛిన్నం చేసిన ఫలితంగా ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులు పరిష్కారం అయ్యేంతవరకు జిల్లా వ్యాపితంగా అంగన్వాడీ కార్యకర్తలు ఉద్యమానికి సిద్ధమవుతామని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి హెచ్చరించారు. అందులకు ఐసిడియస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పొద్దుటూరు అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓలు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. పాల్గొన్నారు.

గ్రూప్-1లో ప్రతిభ చూపిన మిట్స్ విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర- మదనపల్లి: కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువ రాజ్ మాట్లాడుతూ గ్రూప్ - 1 నందు రాష్ట్ర స్థాయి లో తమ కళాశాల పూర్వ విద్యార్థులు అయిన కే. ప్రవీణ్ కుమార్ రెడ్డి కు 4 వ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక అయినట్లు మరియు ఏం. పవిత్ర అసిస్టెంట్ ట్రేసరీ ఆఫీసర్ గా ఎంపిక అయినట్లు ఆయన అన్నారు. కే. ప్రవీణ్ కుమార్ రెడ్డి మిట్స్ కళశాల నందు 2009 లో బి.టెక్ ఈఈఈ పూర్తి చేసారని, ఏం. పవిత్ర 2018 లో బి.టెక్ ఈసిఈ పూర్తి చేసిందని ఆయన అన్నారు. తమ కళాశాల విద్యార్థులు ఎంతో పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన వీరిని కళాశాల తరుపున సన్మానించడం జరిగింది. విద్యార్థులు తమ తమ లక్ష్యాలను పట్టుదలతో సాధిస్తే ఏది కష్టం కాదు అని కే. ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టుదలతో నా టార్గెట్ ను నేను సాధించడం జరిగిందని ఆయన అన్నారు. తమ లక్షాన్ని సాధించడానికి మా తల్లిదండ్రులు ప్రోత్సాహం ఎంతో ఉందని ఏం. పవిత్ర అన్నారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పవన్, కలశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎపిఎన్‌జిఓ నాయకులు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : రాష్ట్ర ఎపిఎన్‌జిఓ 21 వ మహాసభలు విజయ వాడ లోని ఇందిరాగాంధీ స్టేడి యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివా సరావు, ప్రధాన కార్యదర్శి, శివా రెడ్డి ఆధ్వర్యంలో జరిగియి. ఈ సభలకు ముఖ్య సీఎం జగన్ మోహన్ రెడ్డి విచ్చేశారు. ఉద్యోగులకు అన్నివిధాలా అండగా ఉంటామని, పెండింగ్ లో ఉన్న డిఏ, మహిళా ఉద్యోగులకు ఐదు రోజులు స్పెషల్ క్యాజువల్ లీవ్‌లు మంజూరు చేస్తానని ముఖ్య మంత్రి ప్రకటించారు . రాష్ట్ర ఉపాధ్యక్షులు వై .ప్రసాద్ యాదవ్ ముఖ్య మంత్రివర్యులు వై యస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకం గా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యోగుల భారీగా తరలి వచ్చారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-సిద్దవటం : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిద్దవటం ఎస్ఐ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎర్రచందనం, ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు.

ప్రజాస్వామ్య రూపకల్పనలో రచయితల పాత్ర కీలకం

విశాలాంధ్ర-కడప వైవీయూ : సమాజ నిర్మాణానికి రచయితలు తమ కలాలను ఖడ్గాలుగా ఝులిపిస్తూ బలమైన ప్రజాస్వామ్య రూపకల్పన కోసం శ్రమిస్తున్నారని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వర రెడ్డి అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్పూర్ లో అభ్యుదయ రచయితల సంఘం అఖిలభారత మహాసభలలో అరసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష వర్గసభ్యులు ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వర రెడ్డి "రోల్ ఆఫ్ లిటరేచర్ బిల్డింగ్ ఇన్ బిల్డింగ్ ఏ బెటర్ సొసైటీ" అనే అంశంపై ప్రసంగిస్తూ సాహిత్యం సమాజ ఆవరణాన్ని కాపాడే ఆయుధంలా, పని ముట్టులా పనిచేస్తుందని తెలిపారు. సాహిత్య కళ విస్తృతమైన భావనా పరిధులను కలిగి, యావత్ సమాజ స్వరూపాన్ని, అవసరాన్ని మార్పు నుప్రతిధ్వనిస్తోందని తెలిపారు. వర్తమానం కంటే మెరుగైన ప్రజాస్వామ్యాన్ని, సామాజిక జీవితాన్ని కోరి, మార్పు కోసం తపించేవారు నేటి రచయుతలన్నారు. వర్తమాన సమాజంలోని స్థితి గతులను అర్థం చేసుకొని, తక్షణం మారాల్సిన అంశాలను సాహిత్య ఎజెండాలుగా మార్చుకొని ఆధునిక రచయితలు వారి రచనలు చేస్తున్నారన్నారు. 19 శతాబ్దం ఉత్తరార్ధ నుండి, స్థూలంగా చెప్పాలంటే కందుకూరి వీరేశలింగం నుంచి సాహిత్యం సామాజిక చైతన్యం వైపు ప్రయాణం చెయ్యడం ప్రారంభించిందని తెలిపారు. బెంగాల్లోని రాజారామ్ మోహన్ రాయ్ ప్రభావంతో ప్రారంభమైన సంఘసంస్కరణ, సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాల ప్రభావం కందుకూరి నుండి స్పష్టంగా కనిపిస్తుందని ఉదహరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే మార్క్స్, ఎంగెల్స్ ప్రభావంతో ప్రారంభమైన అభ్యుదయ సాహిత్యోద్యమం వర్గ దృక్పథంతో సాహితీ సృష్టికి నదుం బిగించిందని స్పష్టం చేశారు. పీడకులు - పీడితులుగా, పెట్టు బడు దారులు- శ్రామికులుగా, దోపిడీదా రులు - బాధితులుగా విడిపడ్డ రెండు వర్గాల స్వరూప - స్వభావాలను అంచనా వేస్తూ, పీడిత, తాడిత, శ్రామికుల పక్షాన నిలబడి అండ దండలను అందించింది అభ్యుదయ సాహిత్య మన్నారు. 'కష్టజీవి' కి ఇరువైపులా నిలబడే వాడు 'కవి' అని నిర్వచించిన శ్రీశ్రీ వాక్యం అభ్యుదయ భావనకు ఊపిరి లాంటిందని వివరించారు. స్త్రీల, దళితుల, బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం సాహిత్యం ఉద్భవించిందన్నారు. రచయితలు విభిన్న కోణాల్లో సాహిత్య సృష్టి చేశారని తెలిపారు. పూర్వం తెల్లదొరల పెత్తనం పోవాలని పోరాటం చేసిన రచయితలు స్వాతంత్ర్యానంతరం నల్లదొరల పెత్తనాన్ని నిరసిస్తూనే ఉన్నారని తెలిపారు. రచయితలు, పాత్రికేయులు, ఉద్యమ కారులను నిర్మూలిస్తున్న రాజ్యంపై తిరుగుబాటు బావుటా ఎగరేయడం నుంచి ఇంకా రగులుతున్న మణిపూర్ మారణ హోమం దాకా రచయితలు స్పందిస్తూనే ఉన్నారు. నవ శకానికి నాంది పలకేపనిలోనే ఉన్నారని ఎప్పుడూ ఉంటారని స్పష్టంచేశారు. మెరుగైన సమాజ నిర్మాణంలో సాహిత్యం పాత్ర పై రామ్ పునియాని (ముంబై), సరబ్జిత్ సింగ్ (పంజాబ్), డా. అరమ్ (తమిళనాడు), ప్రొ. వేదప్రకాష్ (అలీఘర్), వినీత్ తివారీ (మధ్య ప్రదేశ్) లు ప్రసంగించారు. అరసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు, వైయస్సార్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సిద్ధ మూర్తి రాజగోపాల్ రెడ్డి దేశవ్యాప్తంగా విభిన్న భాషల రచయితలు పాల్గొన్నారు.

సీపీఐ బస్ యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రాజెక్టుల పూర్తి కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) చేపట్టిన బస్‌యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడులు తెలిపారు. బస్ యాత్రకు సంబంధించిన గోడపత్రాలను వారు స్థానిక పెన్నానగర్ లోని సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 17వతేది నుండి సెప్టెంబర్ 8వ తేది వరకు సీపీఐ బస్ యాత్ర జరుపుతున్నామన్నారు. జిల్లాలోకి వస్తే కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలపలేదని మరి వైసీపీ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. రాజోలి ఆనకట్టు కెపాసిటి పెంచుతామని చెప్పి గాలికి వదిలేశారన్నారు. గండికోట ప్రాజెక్టులో కండ్ల ముందు నీళ్లు ఉన్నా పంటకాల్వలను పారించలేని దుస్థితిలో జగన్‌మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నిర్వాహణ శూన్యమైందన్నారు. చేనేత పరిశ్రమను కుదేలు చేసే విధానాలు అవలంభిస్తోందని అన్నారు. ఉర్దూ యూనివర్సిటి ఏర్పాటుకు చర్యలే లేవన్నారు. వక్ఫ్ బోర్డు భూములు, ప్రభుత్వ భూములు లేక ఎకరాలు అన్యాక్రాంతమై అక్రమ కట్టడాలు వెలుస్తున్నా అధికారుల్లో చలనం లేదని తెలిపారు. మైన్, శ్యాండ్, ల్యాండ్ యదేచ్ఛగా దోచుకుంటున్న అధికార పార్టీకి అధికారులు సహకరిస్తున్నారని, పర్యవ సానంగా ప్రజలం దరికి దక్కాల్సిన ప్రకృతి సం పద దక్కడం లేదని, దీంతో అధిక ధరలు పెరిగి ప్రజల జీవనం అతలాకుతలం అయిందన్నారు. 350పడకల జిల్లా ఆస్పత్రులకు రూ.5కోట్లు విడుదలచేశామని రెండు దఫాలు అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి విడుదల రజనీ తెలిపారని, మరి మన పెద్దాసుపత్రి ఎందుకు మందుల కొరతతో అల్లాడుతున్నదన్నారు. ఈ దశలో సీపీఐ ప్రాంతాల అభివృద్ధికై, ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కోసం బస్‌యాత్రను సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కడప జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఓబులేసులు హాజరౌతారని, కావున అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, సీపీఐ ఏరియా నాయకులు చంద్రశేఖర్, బాష, కళ్యాన్ తదితరులు పాల్గొన్నారు.

పనిభారం సాకుతో ఆధార్ సేవలకు దూరం

రెండు కేంద్రాల ఏర్పాటుకు అనుమతి- ఉదాసీనంగా అధికారులు- నిరుపయోగంగా యంత్రాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రస్తుత తరుణంలో ప్రతి పనికి ఆధార్‌కార్డు తప్పనిసరి అయిన నేపథ్యంలో ఆ మేరకు ప్రభుత్వం ఆధార్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తోంది. అయితే అందుకు భిన్నంగా ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఇక్కడ రెండు ఆధార్ కేంద్రాలు ఉన్నాయి. ఒకటి ముద్ద నూరు రోడ్డులోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి కార్యాలయంలో ఉండా మరొకటి రాణివనం ప్రాంతంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణంలో ఉంది. ఎర్రగుంట్ల ప్రాంతంలోని జనాభాకు తగ్గట్లుగా ఈ కేంద్రాలు సకాలంలో సేవలను అందించలేకపోతున్నాయి. ఇలాంటి తరుణంలో మరో రెండు సేవా కేంద్రాలను ఏర్పాటుచేయాలని ఉన్నతాధికారులు భావించారు.ఆ మేరకు స్థానిక రైల్వేగేటు సమీపంలోని రెండవ సచివాలయం, కడప రోడ్డులోని మూడవ సచివాలయంలో వీటిని ఏర్పాటు చేయాలని భావించారు. అందుబ కు వీలుగా అవసరమైన యంత్ర పరికరాలను ఇక్కడికి పంపించారు. అయితే వీటి ఏర్పాటు ద్వారా తమపై పనిభారం పడుతుందన్న భావనతో సదరు ఉద్యోగులు వాటిని అందు బాటులోకి తెచ్చేందుకు నిరాసక్తి చూపుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఐదు మాసాలు నిండిన చిన్నారులకు సైతం ఆధార్‌కార్డు అనివార్యమవు తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆధార్ సేవలను మరింత విస్తృతం చేయాల్సిన తరుణంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం ఏ మేరకు సబబో సదరు అధికారులే సమాధానం చెప్పాల్సిఉంది.

9వ సచివాలయంలో ఏర్పాటు - కమీషనర్: ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్‌ను వివరణ కోరగా మరో రెండు మూడు రోజుల్లో 9వ సచివాలయ కార్యాలయంలో కొత్తగా ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు.

మార్నింగ్ విజిట్‌లో నగరపాలక సంస్థ కమీషనర్

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమీషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ మార్నింగ్ విసిట్‌లో భాగం గా సోమవారం 48వ డివిజన్ హోమియోపతి కాలేజ్ ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికలను పరిశీలించారు కార్మికులు విధులకు సమయానికి హాజరవు విధముగా చర్యలు తీసుకోవాలని సానిటరీ సెక్రటరీలకు ఆదేశించారు. హోమియోపతి కాలేజ్ వద్ద నీటి పైప్లైన్ లీకేజ్ వెంటనే మరమ్మతులు చేయించు విధముగా చర్యలు చేపట్టాల్సిం దిగా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. డివిజన్ నందు పబ్లిక్ వాటర్ ట్యాప్సకు మరమ్మతులు చేయించి ప్రజలకు నీటి సౌకర్యం లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కమ్యూనిటీ సెక్రటరీ వారికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆచార్య కాలనీ నందు కాలవలను పరిశీలించిన ఆహార పదార్థాలు మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను వెంటనే ఆ కాలనీల నుండే శుభ్రం చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వీధి దీపాల మరమ్మతులు చేయించి ప్రతి ఒక్క వీధి దీపాలు కూడా వెలుగు విధముగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగా అధికారులకు ఆదేశించారు.

పథకం ప్రకారమే రాజారెడ్డి హత్య

సీఐడీ ద్వారా విచారణ జరిపించాలి: మాజీ ఎమ్మెల్యే వరద



విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: డాడి హోం రాజారెడ్డిని పథకం ప్రకారమే హత్య చేశారని, సీఐడి ద్వారా విచారణ జరిపిస్తే తప్ప హత్య వెనుక ఉన్న సూత్రధారులు బయటికి వస్తారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరద రాజులరెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల ముందే ప్లాన్ చేసి పథకం ప్రకారం రాజారెడ్డిని హత్య చేసి డాక్టర్‌ను ముందే మాట్లాడుకొని గుండెపోటు అని బాడీని తీసు కెళ్లారని గుర్తుచేస్తూ డాడిహోంలో దత్తత తీసుకున్న ఉన్నతస్థాయి అధికారులు రాజారెడ్డిది హత్యేనని కలెక్టర్‌కు తెలపడంతో కలెక్టర్ రీపోస్టుమార్టంను ప్రత్యేక డాక్టర్ల బృందం చేయించారన్నారు. రీపోస్టుమార్టం విశయంలో పోలీసుల ప్రమేయం ఎలాంటిది లేదన్నారు. రాజారెడ్డి హత్య విశయంలో అధికారపార్టీకి చెందిన కొందరి ప్రమేయం ఉందన్నారు. కేవలం పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటో తెలపాలన్నారు. పోలీసులు సైతం ఈ హత్యవెనుక ఉన్న వారిని కాపాడే ప్రయత్నం చేయడం వ్యవస్థకే సిగ్గుచేటన్నారు. రాజారెడ్డి హత్య కేసును సీఐడీ ద్వారా విచారణ జరిపించి హత్య వెనుక ఉన్న వారిని అరెస్ట్ చేయాలని కోరుతూ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ ఎంపీపీ గురివిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, అమీర్‌బాష, వెంకటకొండయ్య పాల్గొన్నారు.

పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తపాల శాఖ ఏపీ రాష్ట్ర సర్కిల్ డిప్యూటి సెక్ర టరీ పిఎస్ డేవిడ్‌రాజ్, అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీ అజీమ్‌బాష, డివిజన్ సెక్రటరీ డి.సుభాన్, పోస్ట్‌మ్యాన్ డివిజన్ సెక్రటరీ శంక్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణం లోని ప్రధాన తపాలాశాఖ కార్యాలయం వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా డేవిడ్ రాజ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఐక్యంగా నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్ సాధన కొరకు గడిచిన తొమ్మిది నెలలుగా(యన్‌జేసీపి) ఆధ్వర్యం లో అనేక పోరాటాలను దశల వారీగా నిర్వహించడం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగా ఢిల్లీలోని రాంలీల మైదా నంలో జరిగిన ర్యాలీలో దాదాపు లక్షమంది ఉద్యోగులు పాల్గొని విజయ వంతం చేశారని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఇంత పెద్దఎత్తున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉమ్మడిగా పోరాటం నిర్వహించడం ఇదే ప్రప్రథమం అని పేర్కొన్నారు. గత 9నెలలుగా చేస్తున్న ఈ పోరాటం కారణంగా కేంద్ర ప్రభుత్వంలో కదలిక వచ్చిందని యన్‌పీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను తిరిగి పునరుద్ధరించే వరకు ఈ పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్‌మాస్టర్ సుబ్బరాయుడు, అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ హనీఫ్, డివిజనల్ తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజెపి అధికారంలోకి రావడం కల్ల: వేలూరు

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి అధికారంలోకి రావడమ నేది కల్ల అని కాంగ్రెస్‌పార్టీ పులి వెందుల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఆయన్ను కలిసిన విలేకరుల తో మాట్లాడుతూ 2024లో ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యం లో అధికారంలోకి రావడం తధ్యమని తెలంగాణ రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షు డు బండి సంజయ్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. నిన్నగాక మొన్న బాధ్యతలు చేపట్టిన పురంధేశ్వరికి నాయకులు, కార్యకర్తల వివరాల గురించి సమాచారమే లేదన్నారు. ఇలాంటప్పుడు ఏపీలో అధికారం ఎలా చేపడుతారో అర్థంకాలేదన్నారు. ఇంత వరకు విభజన అంశాల గురించి ఏ ఒక్కరోజైనా పురంధేశ్వరి ప్రస్తావించారా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు బిజెపి తీరని ద్రోహం చేసిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి రాగానే ఏపీకి ప్రత్యేకహోదా, పోలవరం నిర్మాణ బాధ్యత, కడపకు ఉక్కు పరిశ్రమ, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ విభజన అంశాలతో పాటు రూ.500లకే గ్యాస్ సిలెండరు, ప్రతి రైతుకు రూ.6లక్షల వరకు రుణమాఫి, ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.6వేలు చొప్పున ఆర్థికసా యం అందిస్తామన్నారు. అలాగే పెరిగిన నిత్యావసరాల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలెండరు ధరలు పూర్తిస్థాయిలో కాంగ్రెస్‌పార్టీ తగ్గిస్తుందన్నారు. ఇవన్నీ బండి సంజయ్ తెలుసుకోకుండా తాము అధికారంలోకి వస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2024లో తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో దేశంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలోకి రావడం తధ్యమని శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తంచేశారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



జగన్ పాలనలో సంక్షేమానికి పెద్దపీట
డిప్యూటీ సీఎం అంజాద్‌బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రం వైసీపీ ప్రభుత్వంతోనే అన్ని విధాల అభివృద్ధి చెందిందని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాయని ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. సోమవారం 22 వ డివిజన్ మారుతీ నగర్ సచివాలయం-1 మారుతీ నగర్ లోని రాజారెడ్డి వీధి వద్ద గల పలు ప్రాంతాలలో ఆ డివిజన్ ఇంచార్జ్ ఈటె రామచంద్రయ్య ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలోనే మహిళా సాధికారతకు పెద్ద పీట వేయడం జరిగిందని, 99 శాతం పథకాలను మహిళల పేరుతోనే అందించడం జరుగుతోందని, మహిళలు సంక్షేమం పథకాలను తెలుసుకొని సామాజికంగా, ఆర్థికంగా లబ్ది పొందాలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌భాష అన్నారు. తొలుత బోలా పద్మావతి నగర్ వీధి వద్ద నుండి ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. 105 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రికి అభిమానులు,నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన సీఎం జగన్ సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, పాక సురేష్, బాల స్వామి రెడ్డి, శ్రీరంజన్ రెడ్డి, చెన్నయ్య, వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, సుబాన్‌బాషా, హాజరత్ పీరాన్ మున్నా, పవర్ అల్తాఫ్, అహమ్మద్, జయ చంద్రా రెడ్డి, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, మూలే సరస్వతి, మున్సిపల్ డిఈ శ్రీనివాసరావు, నగర కార్పొరేటర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐదోరోజుకు చేరుకున్న భాగవత పఠనం

విశాలాంధ్ర-పులివెందుల: అనంత జిల్లా పుట్లూరు మండలం మడ్డిపల్లిలో చేపట్టిన భాగవత పఠనం ఐదో రోజుకు చేరినట్లు నాలుగు జిల్లా మీడియాకో ఆర్డినేటరు యాగంటి బాలకృష్ణా రెడ్డి తెలిపారు. లోక కల్యాణం కోసం శాంత సదానందస్వామి ఆధ్వర్యంలో బాగవత పఠనం కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలోని అనంత, కడప ఉభయ జిల్లా భాగవతులు పాల్గొన్నారు.

ఐటిఐ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక కందుల ఓబులరెడ్డి ఐటిఐలో 2023-24సంవత్సరానికి సంబంధించి మిగులు సీట్ల భర్తీ కోసం మూడో విడత దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు ప్రిన్సిపల్ ప్రసాదరావు తెలిపారు.. టెన్త్ పాస్ లేదా ఫెయిల్ అయిన వారికి ఇక్కడ ఐటిఐలో చేరే అవకాశం ఉందన్నారు. ఈ నెల 26వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ నెల 31వ తేదీన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గంగవరంను కలిసిన వేపరాల గ్రామస్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అధికార వైసీపీ రెబల్ నేతగా గుర్తింపు పొందిన గంగవరం శేఖర్‌రెడ్డిని సోమవారం జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన పలువురు కలవడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. సుమారు 50 చేనేత కుటుంబాలు ఆయనతో ఎర్రగుంట్లలోని కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు గంగవరంతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. నియోజకవర్గ రాజకీయాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. త్వరలో మరోసారి కలుద్దామని గంగవరం వారికి చెప్పడం కనిపించింది. ఇదిలా ఉండగా నిన్నమొన్నటి వరకు స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డితో సఖ్యతగా వ్యవహరించిన గంగవరం అనంతరం దూరం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గంగవరంను వేపరాల గ్రామస్తులు కలవడం చర్చకు దారితీసింది.

బిటెక్ రవికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం వి కొత్తపల్లె గ్రామంలో సోమవారం పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవికి ఘన సన్మానం లభించింది. గ్రామంలో జరుగుతున్న సీతారామలక్ష్మణ స్వామి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు., ఈ సందర్భంగా ఆయన రాములోకిరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన బిటెక్ రవికి టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దుశ్శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఇన్‌చార్జి చిట్టిబోయిన బ్రహ్మయ్య, నాయకులు పేర్ల రమణారెడ్డి, రైతు సంఘం నాయకుడు నాగభూషణం, బండల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగృహాల లక్ష్యాలను పూర్తిచేయాలి

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలో పక్కా గృహాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి అధికారులకు సూచించారు. మండల కేంద్రమైన సిద్దవటంలో సోమవారం పక్కా గృహాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 1,116 గృహాలు మంజూరవగా అందులో దాదాపు 600 గృహాలు పూర్తయ్యాయన్నారు. 500 గృహాలు వివిధ స్థాయిలో ఉండగా 360 మంది బిఎల్ స్థాయిలో ఉన్నాయన్నారు. ఆయా గృహాలను స్టేజీల వారిగా వారానికి 42 గృహాలు చొప్పున పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జవహర్ బాబు, తహసీల్దార్ లక్ష్మీదేవి, ఇంచార్జి హౌసింగ్ ఏఈ చెన్నయ్య, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కిషోర్ డాన్స్ అకాడమీ ప్రారంభం

విశాలాంధ్ర-కమలాపురం : నగరంలోని కిషోర్ డాన్స్ అకాడమీ నూతనంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం డాన్స్ అకాడమీ మాస్టర్స్ ..కిషోర్, ఆకాష్. ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి ఎస్ ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ అండ్ పి జికళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం డాన్స్ అకాడమీ మీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చిన్నారులు యువత చదువు క్రీడా అంతా అవసరమో సాంస్కృతిక డాన్స్ తదితర వాటిపై కూడా చిన్నారులు యువత నేటి కాలంలో ఆసక్తి చూపుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాజోలి నిఖిల్ రెడ్డి యువకులు పాల్గొన్నారు.

కె.శాంతమ్మ మృతికి సీపీఐ నాయకుల సంతాపం

విశాలాంధ్ర బ్యూరో - కడప: సిపిఐ సీనియర్ నాయకురాలు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు కె.సుబ్బన్న సతీమణి గూడూరు మాజీ ఎంపీటీసీ కె.శాంతమ్మ మృతికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసు, జి. ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నగర కార్యదర్శి ఎస్.వెంకటశివలు సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. సోమవారం స్థానిక ఆలంఖాన్‌పల్లిలోని కె.శాంతమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.శాంతమ్మ చిన్నతనంలోనే 1949లో సిపిఐ నిషేధ సమయంలో జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలైన నంద్యాల నాగిరెడ్డి, జె.వెంకట్రామిరెడ్డి లాంటి వారికి నిషేధాజ్ఞలు లెక్కచేయకుండా భోజనాలు చేరవేసేవారన్నారు. కె.శాంతమ్మ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు కె.సుబ్బన్నకు స్వయాన అక్క కూతురు కావడంతో, కమ్యూనిస్టు ఉద్యమంపై, నాయకుల పట్ల అచంచలమైన విశ్వాసాన్ని కలిగి ఉండడం వల్ల పార్టీ నాయకులు కె.సుబ్బన్నతో వివాహం జరిపించారన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్ని కష్టాలు ఎదురైనా నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు కమ్యూనిస్టుగా జీవించారన్నారు. కె.శాంతమ్మ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలుగా మహిళల సమస్యల పైన, మహిళలపై జరుగుతున్న దాడులు వేధింపులపై అనేక పోరాటంలు నిర్వహించారన్నారు. వ్యవసాయ కూలీల సమస్యలపై కూలి రేట్లు పెంచాలని పెత్తందారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కీలక భూమిక పోషించారన్నారు. కుల వివక్షత, అంటరానితనం, వెట్టి చాకిరి విముక్తి కోసం, రెండు గ్లాసుల విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. పార్టీ ఇచ్చిన దున్నేవాడికే భూమి అనే నినాదాన్ని అందుకొని సాగిన సమరశీల పోరాటాలలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. శోత్రియం భూములు పంచాలని భూస్వాములకు ఎదురొడ్డి నిలిచారన్నారు. రామనపల్లె భూ పోరాటంలో దళిత వాడను భూస్వాములు తగలబెట్టిన సందర్భంగా దళితులకు అండగా నిలిచిందన్నారు. ఒక వైపు కుటుంబాన్ని, మరోవైపు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తూనే కడప మండలం గూడూరు ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. శాంతమ్మ భర్త కె.సుబ్బన్న కార్మిక సమస్యలపై అవిశ్రాంత పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. జిల్లాలో కమ్యూనిస్టు శ్రేణులు అవసరమై ఇంటికి వస్తే ఆశ్రయం కల్పించి ఆదరించేవారన్నారు. ఆలంఖాన్ పల్లెలో విద్యార్థి, యువజన, బాల సంఘాలను ఏర్పాటు చేసి సంక్రాంతి యువజన ఉత్సవాలను ప్రతి ఏటా నిర్వహించి కుల మతాలకతీతంగా నిర్వహించి కక్ష్యలు కార్పన్యాలను రూపుమాపేందుకు కృషి చేశారన్నారు. జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదురైనప్పటికీ, ఆర్థికంగా చితికిపోయినప్పటికీ నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు కమ్యూనిస్టుగా జీవించిన శాంతమ్మ మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. వారి మృతికి సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.బషీరున్నిసా, వేణుగోపాల్, వి.గంగాసురేష్, నగర నాయకులు వేముల ఓబులేసు, ఉద్దె మద్దిలేటి, పి.మల్లికార్జున, వి.భాగ్యలక్ష్మి, సోమవారపు సుబ్బరాయుడు, నరసింహారావు, చెంచయ్య నాగరాజు, భరత్ కుమార్, మధు బాలాజీ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి ఆరాధనలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈ నెల 24 వ తేదీ నుంచి కడప నగరంలోని ది పెంతెకొస్తు మిషన్ చర్చి నందు ప్రత్యేకమైన బైబిల్ పఠనములు, దైవిక స్వస్థతనిచ్చు ఆరాధనలు నిర్వహించనున్నట్లు టిపిఎమ్ దైవ సేవకులు తెలిపారు. నగరంలోని రామాంజనేయపురంలో ఉన్న ది పెంతెకొస్తు మిషన్ చర్చిలో ఈనెల 24 నుంచి 27 తేదీ వరకు ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి బైబిల్ పఠనములు, సాయంత్రం 6 గంటల నుంచి దైవిక స్వస్థతనిచ్చు ఆరాధనలు కొనసాగుతాయన్నారు. రోగుల కొరకు ప్రత్యేకంగా ప్రార్థనలు చేయబడతాయన్నారు. ఈ లోక రాజ్యములు నిశ్చలమైన దేవుని రాజ్యము అనే అంశంపై దైవజనులు ప్రసంగిస్తారన్నారు. కాలం సంపూర్ణమై ఉన్నదని, ప్రతి ఒక్కరు మారుమనస్సు పొంది దేవుని నమ్ముకోవాలని దైవజనులు తెలిపారు. ఈ సభలకు ప్రవేశం ఉచితమని ప్రతి ఒక్కరు కూడా ఆరాధనలకు హాజరై ప్రభువైన ఏసుక్రీస్తు వారి ఆశీర్వాదాలు పొందాలని దైవ సేవకులు కోరారు.

జూదరుల అరెస్టు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో సోమవారం నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రోషన్ తెలిపారు. ఈ విషయాన్ని సోమవారం ఆయన అక్కడి పోలీస్‌స్టేషన్‌లో వివరించారు. ఆ వివరాలిలావున్నాయి. బలపనూరు గ్రామంలోని వాటర్‌ప్లాంటుకు ఎదురుగా కంప చెట్లలో జూదమాడుతున్నట్లు కచ్చితమైన సమాచారం అందించింది. దీంతో ఆయన పోలీస్‌సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిశీలించగా, అక్కడ కొంత మంది లోపల బయట అంటూ అరుస్తున్న అరుపులు వినిపించాయి. అక్కడికి వెళ్లి పరిశీ లించగా నలుగురు వ్యక్తులు కనిపించారు. వారిని విచారించగా జూదమాడు తున్నట్లు అంగీకరించారు. ఆ నలుగురిని అరెస్టు చేయడంతో పాటు 52 పేక ముక్కలు, రూ.4200లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు రోషన్ వెల్లడించారు. అసాంఘిక కార్యకలాపాల గురించి 9121100613 సెల్ నంబరుకు సమాచారం అందిస్తే తాము కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఆ మేరకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

జగన్ పాలనలో దోపిడీకి స్వేచ్ఛ: మాజీ ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక విచ్చలవిడిగా దోపిడికి స్వేచ్ఛ ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి విమర్శించారు. నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మొదలు ఎంపీలు, ఎమ్మెల్యేలు, వైకాపా నాయకులు విచ్చలవిడిగా దోపిడి చేస్తూ అక్రమంగా వేల కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారని అన్నారు. ఇందుకు నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికలలో వారు ఖర్చుచేసిన డబ్బే నిదర్శనం అన్నారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీలోని 13వ వార్డు మెంబర్ కు ఒకే పార్టీవారే పోటీ పడ్డారని కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కుమారుడు విజయం సాధించారని, డబ్బులుంటే ఏదైన చెయ్యగలం అని ఎమ్మెల్యే ఆలోచన చేసినప్పటికి ప్రజల కు అందుబాటులో ఉండే వ్యక్తిని గెలిపించారన్నారు. ఎమ్మెల్యే తరపు అభ్యర్థికి డబ్బులు పంపిణీ చేసింది క్రికెట్ బెట్టింగ్ నిర్వహించేవారేనన్నారు. ముఖ్యమంత్రి మొదలు గ్రామస్థాయి నాయకులు అక్రమంగా సంపాదించే డబ్బుతో ఎన్నికలలో ఖర్చు చేసి గెలవాలనుకోవడం దీనికి విజ్ఞత గల ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పారని ఇందుకు నిదర్శనం స్థానిక సంస్థల ఎన్నికలేఅన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర-కడప : పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గుడిమె జయరాజు డిమాండ్ చేశారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పరిశపోగు శ్రీనివాస రావు మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ విజయరామరాజుకు సోమవారం విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుడిమె జయరాజు మాట్లాడుతూ ఎస్సీ సబ్ నిధుల ద్వారా చెప్పులు కుట్టే మాదిగలకు, చర్మకారులకు షాపింగ్ మాల్స్ ను కట్టించి ఇవ్వాలని కోరారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెప్పులు కుట్టే మాదిగలకు, డప్పు కొట్టే మాదిగలకు రూ.5000లు పెన్షన్ సౌకర్యాన్ని పెంచాలని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్‌గా డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఓబులేసు, కంచుపాటి ఏసన్న, వీరసుబ్బరాయుడు, బాలగురవయ్య, సుధాకర్, విజయ్, బాబురావు, కుళాయప్ప, తిరుమలయ్య తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

2024లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ సమావేశం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో మంచాల పుష్పరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా సమన్వయ కన్వీనర్ బండి జకరయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్యామల హాజరయ్యారు. ఈ సందర్భంగా జకరయ్య మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జమ్మలమడుగు నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కేంద్రీకరించి పనిచేస్తుందని అన్నారు. అందులో భాగంగానే క్షేత్రస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసుకునేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని, అందులో గండికోట ప్రాజెక్టు, మైలవరం రిజర్వాయర్ ద్వారా సాగునీరు, త్రాగునీరు అందించిందన్నారు. 2024లో బిజెపి తిరిగి అధికారం చేపడితే దేశం అల్లకల్లోలం అవుతుందని కనుక ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందని అందుకోసము దేశ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని బలపరచాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే జమ్మలమడుగు నియోజకవర్గంలో గెలిపే ధ్యేయంగా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మంచాల పుష్పరాజు జమ్మలమడుగు, టౌన్ అధ్యక్షుడు పాదముతో రాజేష్, మైలవరం మండలం అధ్యక్షుడు మహేష్ నాయుడు, ఎర్రగుంట్ల మండలాధ్యక్షుడు యేసయ్య, పెద్దముడియం మండల అధ్యక్షుడు సరస్వతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీఓ

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్ధవటంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ జవహర్ బాబు తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. 22వ తేదీ నుంచి 25వ తేది వరకు ఆధార్ స్పెషల్ క్యాంపులను సచివాలయాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 22, 23వ తేదీల్లో సిద్దవటం, 24వ తేదీన పెద్దపల్లి, 25వ తేదీన మాధవరం-1 సచివాలయాలలో ఆధార్ ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ తెలిపారు.

చేనేత సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా
నేత కార్మికులకు గంగవరం భరోసా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రివైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి గట్టిగా కృషి చేస్తానని వైసీపీ తిరుగుబాటు నాయకులు గంగవరం శేఖర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం స్థానిక కార్యాలయంలో గంగవరంను మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన సుమారు 50 మంది చేనేతకార్మికులు, ఆ రంగానికి చెందిన ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా వారు తాము ఎదుర్కొంటున్న సమస్యలను గంగవరం వద్ద ఏకరువు పెట్టారు. చేనేత కార్మికులకు మాస్టర్ వీవర్స్ ముడినరుకు ఇవ్వని కారణంగా వారు పనులు లేక అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలో కనీసం పది రోజులు కూడా పని లేని కారణంగా బతుకుదెరువు కోసం వలసలు వెళుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మాస్టర్ వీవర్స్ పడుగు, ప్యాక్స్, ముడిదారం సకాలంలో ఇవ్వాల్సి ఉంటుందని అయితే వాటిని అందించడం లేదన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సైతం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. నేతన్న నేస్తం పథకం అర్హుల జాబితాలో నూలు ఎత్తేవారిని, గంజి వేసే వారిని, నూలు వడికే వారిని వార్పుతోడే వారిని చేర్చాలని వారు గంగవరం దృష్టికి తెచ్చారు. నేతన్న సమస్యలను సావధానంగా ఆలకించిన గంగవరం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యల సాధనకు వీలుగా ముఖ్యమంత్రిని కలిసేందుకు అనుమతి కోరదామన్నారు. పిదప మీతో కలిసి అక్కడికి వెళ్లి సమస్యలను సీఎంకు వివరిద్దామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నుండి సానుకూలత లభించేలా గట్టిగా కృషి చేస్తానని ఈ సందర్భంగా గంగవరం వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రతినిధులు జి.కొండప్ప, దండె వెంకటేశ్వర్లు, మద్దూరి దాసు, సింగం సాంబగురు, పల్లా వినోద్, గుద్దేటి వీరభద్రుడు, బెల్లాల లక్ష్మయ్య, కరుమూరి శీను, జీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

మానవతా సేవలు అద్భుతం: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: మానవతా సంస్థ అందిస్తున్న సేవలు అద్భుతమని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ కొనియాడారు. మానవత సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పులివెందులలో ఏర్పాటు చేసిన శాంతిర్యాలీని సోమ వారం ఆయనతో పాటు అర్బన్ సీఐ రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం మానవత చేపట్టిన సేవలు ఎంతో మందికి దోహదపడుతున్నాయన్నారు. మున్ముందు మరిన్ని విశిష్ట సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. స్థానిక పాతజూనియర్ కళాశాల నాలుగు రోడ్ల సమీపంలో ఏర్పాటు చేసిన ర్యాలీని ప్రారంభించే ముందు అక్కడి మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అక్కడి నుంచి శాంతి రథాలు, మానవతా సభ్యులు, విశేష సంఖ్యలో విద్యార్థులతో కలిసి పూలంగళ్ల వరకు ర్యాలీ సాగింది. ప్రపంచ శాంతిని కోరుతూ ర్యాలీలో విద్యార్థులు నినాదాలు చేశారు. పూలంగళ్ల వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పౌరసరఫరాశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కౌన్సిలరు పార్నపల్లె కిశోర్; మానవత సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు నంబూరు సుబ్బరాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారి హరిశ్చంద్రారెడ్డి, డైరెక్టర్లు గోపాల్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, బివి కృష్ణారెడ్డి, సదాశివారెడ్డి, సుబ్బారెడ్డి, జింకా సుబ్రమణ్యం, నాగేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శివరామిరెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతతో సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : అంకిత భావం తో బాధ్యతతో ప్రజల సమస్యలు పరిష్కరించాలని, వారి పట్ల గౌరవంగా నడుచుకోవాలని, గడువు లోపు వారి ఇబ్బందులకు స్వస్తి పలకాలని జిల్లా మాస్టర్ ట్రైనర్ గద్దె చంద్ర శేఖర్ రావు అన్నారు. సోమవారం కడప పట్టణంలోని నీహార్ శిక్షణా కేంద్రంలో సచివాలయం ఉద్యోగుల నాలుగోవ రోజు ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను, సమస్యలును పరిష్కరించడానికి సచివాలయాలకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే విధులలో నెలకొన్న అనిశ్చితిని,తొలగించి, అభివృద్ధితో కూడిన పరిపాలనను ప్రజలకు అందించాలని ఉద్యోగులకు ఆయన సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ప్రజల సమస్యలను పెండింగ్‌లో ఉంచరాదని ఉద్ఘోదించారు. సమస్యలు చేత పట్టుకొని వచ్చే ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా మెలగాలని, విధులలో అవినీతి కి అవకాశం ఇవ్వకుండా క్రమ శిక్షణతో, నీతి నిజాయితీతో నడుచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ ముగింపు సందర్భంగా శిక్షణలో పాల్గొన్న సచివాలయం ఉద్యోగులకు జిల్లా మాస్టర్ ట్రైనర్ గద్దె చంద్ర శేఖర్ రావు సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. ఈ శిక్షణలో ప్రొద్దుటూరు, పులవెందుల, బద్వేలు, ఎర్రగుంట్ల, మైదుకూరు మున్సిపల్ సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

మనిషిలో మానవత్వాన్ని పెంచడమే లక్ష్యం

విశాలాంధ్ర-చెన్నూరు : మనుషుల్లో మానవత్వం నశించిపోతున్న సమాజంలో మానవత్వాన్ని పెంపొందించాలనె లక్ష్యంతో మానవత సేవా సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంస్థ మండల శాఖ అధ్యక్షుడు జివిన్ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం చెన్నూరు జాతీయ రహదారి నుండి పాత బస్టాండు, పంచాయతీ కార్యాలయం మీదగా పలువీధులలో మానవత్వంపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, మానవత సేవా సంస్థ కమిటీ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటసుబ్బయ్య, తాసిల్దార్ పఠాన్ అలీఖాన్, ఎంపీడీవో సురేష్ బాబు, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మానవత సేవా సంస్థ మండల శాఖ శాశ్వత చైర్మన్ జయభారత్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి, వెంకటరమణారెడ్డి, బసిరెడ్డి, రెడ్డి ప్రసాద్, గురు ప్రసాద్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి, శ్రీనివాసరాజు, బాబు, కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

ఒంటిమిట్ట చెరువు దుస్థితిపై బత్యాల సెల్ఫీ ఛాలెంజ్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు మాట్లాడుతూ రాష్ట్ర విభజనలో భాగంగా భద్రాచలం తెలంగాణకు వెళ్ళినప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి ఏకశిలా నగరము అయినటువంటి ఒంటిమిట్టను భద్రాదిగా గుర్తించి తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఆలయాన్ని రూ. 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు.ఇందులో భాగంగా సోమశిల వెనుక జలాల నుంచి ఒంటిమిట్ట చెరువుకు కోదండరామ ఎత్తి పోతల పథకం ద్వారా నీరు నింపి భద్రాచలంలో మాదిరిగా ఎప్పుడూ యాత్రికులు బోటు షికారు చేసే విధంగా తీర్చిదిద్దాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆరోజు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి చెరువు నిండా నీరు నింపి ఉత్సవాల సమయంలో భక్తుల కోసం బోట్లు కూడా ఏర్పాటు చేశారు. అయితే వైసిపి వచ్చాక జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక కోదండ రామ ఎత్తిపోతల పథకాన్ని పక్కన పెట్టేశారు. ఎప్పుడు చూసినా పైపులు పగిలిపోవడం మరమ్మత్తులు మోటార్లు మరమ్మత్తులు గురి కావడం తో అధికారులు ఆ పథకం నిర్వహణ నిర్వహణను గాలికి వదిలేశారు, ఫలితంగా చెరువులో నీరు లేక వెలవెల పోయింది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఒంటిమిట్ట చెరువుకు కోదండరామ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

ఎర్రజెండాలు నాటి పేదలు ఆక్రమించుకున్న బంజరు భూములకు పట్టాలు ఇచ్చేంతవరకు భూ పోరాటం ఆగదు

సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: భూమిలేని నిరుపేదలు ప్రభుత్వ బంజర భూమిలో ఎర్రజెండాలు నాటి ఆక్రమించుకున్న పేదలకు బంజరు భూములను అసైన్ చేసి పట్టాలు ఇచ్చేంతవరకు భూ పోరాటం ఆగదని సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు ప్రభుత్వ యంత్రాంగాన్ని హెచ్చరించారు. సోమవారం అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండల పరిధిలో బాలిరెడ్డిపల్లి దళితవాడ సమీపంలోని 1152 సర్వే నెంబర్ లో సోమవారం చేపట్టిన భూ పోరాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ బంజరు భూమిలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఆధ్వర్యంలో వందలాది మంది పేదలు ఎర్రజెండాలు చేత బూని ప్రభుత్వ భూమిలో జెండాలు పాతి భూ పోరాటం చేపట్టారు. పేదలకు బంజరు భూములు కేటాయింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు నాలుగుల ధోరణి ప్రదర్శిస్తుందని విమర్శించారు. 70 కుటుంబాల వారు ఈ భూమిపై ఆశలు పెట్టుకొని భూ కబ్జాలకు గురికాకుండా కాపాడుకుంటూ వస్తున్నారన్నారు. భూమిలేని నిరుపేదలకు భూములు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో భూ పోరాటం చేస్తే అప్పటి తాహశీల్దారు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూములు పంచుతామని చెప్పడంతో భూ పోరాటం ఆపివేయడం జరిగిందన్నారు. జాతీయ, రాజకీయ పార్టీలకు ప్రజా సంఘాలకు సమాచారం ఇవ్వకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేలు నాయకులను పెట్టుకొని కలెక్టర్ అసైన్మెంట్ కమిటీ వేయడం చట్ట విరుద్ధమన్నారు. భూములు ఉన్న అగ్రవర్ణాల వారిని అసైన్మెంట్ కమిటీలో చేర్చి భూములు ఇవ్వడానికి ప్లాన్ చేశారన్నారు.దళిత ఎమ్మెల్యే దళితులకు అండగా ఉండకుండా భూములు ఉన్న అగ్రవర్ణాల వారికి అండగా నిలబడడం శోచనీయమన్నారు.సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్ మాట్లాడుతూ బాలిరెడ్డిపల్లి దళితులు భూమి ఇవ్వాలని జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తాహశీల్దారు కార్యాలయాల చుట్టూ చెప్పులు,కాళ్లు అరిగేలా తిరిగిన శెంటు భూమి ఇవ్వక పోవడం దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో పని చేసిన తాహశీల్దారు రోశయ్య వందల ఎకరాలు అగ్రవర్ణాల వారికి దొంగ అసైన్ చేసి కోట్ల రూపాయలు దొచుకున్న తాహశీల్దారు ను ముందు జైల్లో పెట్టి సిట్టింగ్ జడ్జి తో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.దొంగ అసైన్ లో అగ్రవర్ణాల పేర్లు తొలగించి అర్హులైన నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.4 నెలల క్రితం ఈ భూమి లోకి వచ్చి భూ పోరాటం చేస్తామని చెపితే ఇక్కడ ఉన్నటువంటి తాహశీల్దారు మీరు భూ పోరాటం చేయవద్దు అసైన్మెంట్ కమిటీలో పేదలకు పేర్లు పెట్టి భూములు ఇస్తామని చెప్పిన తాసిల్దారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. జిల్లా కలెక్టర్ కు చిత్తశుద్ధి ఉంటే దొంగ అసైన్ చేయించుకున్నటువంటి అగ్రవర్ణాల వందల ఎకరాల భూములను రద్దుచేసి పేద దళితులకు ఇవ్వాలన్నారు. దోచుకున్న వాడికి దోచుకున్నంత చెప్పి రెవిన్యూ యంత్రాంగం రెడ్లకు, నాయుళ్లకు, అగ్రవర్ణ కులస్తులకు భూములు పంచి పెట్టాలని ఉన్నారా, నిరుపేదలకు ఇవ్వాలని ఉన్నారా తేల్చాలన్నారు. భూ పోరాటం వద్దకు పోలీసులను పంపిస్తే భయపడతాం అనుకున్నారా జైలుకైనా వెళతాం భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మా తండ్రి తర్వాత నేనే పేదలకు భూములు పంచుతామని చెప్పి అసైన్మెంట్ కమిటీలో జాతీయ, రాష్ట్ర పార్టీలను కూడా లేకుండా సొంత పార్టీ వాళ్ళను కమిటీలో పెట్టుకొని పేదలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వానికి అసైన్మెంట్ కమిటీ రూల్స్ కూడ తెలియకపోవడం శోచనీయమన్నారు. అసైన్మెంట్ కమిటీ రూల్స్ ప్రకారం అన్ని జాతీయ పార్టీలు రాష్ట్ర పార్టీలు ఉండి ఆ పార్టీల ఆమోదం పొంది పేదలకు భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపడతారన్నారు. అనుభవంలో ఉన్న భూములను అసైన్ చేసుకోండి పట్టాలు ఇచ్చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. దొంగ అసైన్ చేసుకున్న అగ్రవర్ణాల వారి పేర్లే అసైన్మెంట్ కమిటీలో కనిపిస్తున్నాయన్నారు. దళితుల పేర్లే లేవన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సెంటు భూమి ఇచ్చే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను అమలు పరచాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములు పేదలకే దక్కాలని చట్టాలు ఉన్నప్పటికీ ఆ చట్టాలను సయితం తుంగలో తొక్కేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ కబ్జాదారులపై కేసులు బనాయించి వారు ఆక్రమించి దొంగ అసైన్ చేసుకున్న భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. దళితుల ఆధీనంలో ఉన్న భూములన్ని వారికే దక్కాలన్నారు. మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి కేశం ప్రసాద్, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి మరస కృష్ణవేణి, సిపిఐ మండల కార్యదర్శులు రాజశేఖర్ (రైల్వేకోడూరు), సి నాగమ్మ (ఓబులవారిపల్లి), సెల్వం కుమార్ (పుల్లంపేట), చిట్వేల్ మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య, పెనగలూరు మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ పెనగలూరు మండల కార్యదర్శి ఇ సుబ్బరాయుడు, ఓబులవారిపల్లి మండల కార్యవర్గ సభ్యులు రోజమ్మ, డిహెచ్పిఎస్ నాయకులు కుప్పం నరసింహులు, అరిగెల పెంచలయ్య తదితరులు పాల్గొని భూ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

స్పందన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: స్పందనలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి కలెక్టరేట్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ ఓ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్ లతో కలసి అర్జీలను జిల్లా కలెక్టర్ గిరీషా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. సమస్యను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించాలన్నారు. పిటిషన్లు రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వచ్చిన అర్జీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ఆందోళన

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలం కాకుళరం గ్రామ పరిధిలోని కొత్త రాచపల్లిలో తాగునీటి సమస్య గత రెండు నెలలుగా దాదాపు 60 కుటుంబాలు తాగడానికి నీళ్ల కోసం అవస్థలు పడుతుంటే కనీసం అధికారులు ఎవరు పట్టించుకోలేదని అప్పటికే ఉన్న చేతిపంపు బోర్లులో గంటల తరబడి కొట్టిన బిందెడు నీళ్లు రాకపోవడం వ్యవసాయం మరి కూలి పనులు మానుకొని ఎప్పుడు నీళ్లు వస్తాయో వ్యవసాయ బోర్లు దగ్గర ముసలి వాళ్లు ఆడవాళ్లు ఎదురు చూడాల్సిన దుర్భర స్థితి ఏర్పడింది. వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా అన్ని గ్రామాలకు తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చి పదుల సంవత్సరాలు అవుతున్న ఆచరణలో ఎక్కడ సాధ్యం కాలేదని ఇప్పటికైనా అన్ని గ్రామాలకు వెలుగులు ప్రాజెక్టు ద్వారా తాగునీరు ఇచ్చి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పలమనేరు వెంకటేశు, సిపిఐ పట్టణ నాయకులు పి నరసింహులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తండ్రి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం: పసుపులేటి ప్రదీప్ కుమార్

విశాలాంధ్ర-నందలూరు :: తన తండ్రి రాజంపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని యువ నాయకుడు పసులేటి ప్రదీప్ కుమార్ తెలిపారు. దివంగత మాజీ ఎమ్మెల్యే పసుపులేటి బ్రహ్మయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా కుమారుడు ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో బ్రహ్మయ్య వర్గీయులు రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా నందలూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పసుపులేటి బ్రహ్మయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం వైద్య అధికారులు సృజన, చంద్ర శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆడపూరు ముక్తి కనుమ వద్ద ఉన్న పరిపూర్ణ సత్సంగ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు.పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా తమ తండ్రి పసుపులేటి బ్రహ్మయ్య ప్రజల హృదయాలల్లో నిలిచిపోయారని వారి ఆశయాలని తాను తన సోదరుడు పసులేటి పవన్ కుమార్ కొనసాగిస్తున్నట్లుగా పసుపు లేటి ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రమ నిర్వాహకులు చొక్కరాజు రవీంద్ర రాజు, నాగిరెడ్డి సుబ్బా రెడ్డి, టీడీపీ నేతలు మాజీ మండల అధ్యక్షుడు ఎద్దుల వెంకటేశ్వర్లు, పసుపులేటి వీరయ్య, ప్రతాప్, బాబు, మధు,చంద్రశేఖర్ దేవకుమారి పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ నుండి సుధాకర్ బాబు తొలగింపు

విశాలాంధ్ర-పీలేరు: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గం ఎం ఎస్ పి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నటువంటి ఎం సుధాకర్ బాబును ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నుండి తొలగిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఇంచార్జ్ కే ఎస్ రాజు మాదిగ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాయకులు ఇది గమనించి ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం మహాజన రాజ్యస్థాపనకై మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణ మేరకు నిబద్ధతగా ఉద్యమం బలోపేతం చేసి జాతి ఉనికిని కాపాడాలని అదేవిధంగా అన్నగారు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం చలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని మండల ఇన్‌చార్జులు, కో ఇన్చార్జిలు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు గ్రామాల్లో పర్యటించి విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలన్నారు.

ఆర్ఎస్‌యు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సెప్టెంబర్ 7 8 వ తేదీల్లో గుంటూరులోని అంబేద్కర్ భవన్లో జరిగే ఆర్ ఎస్ యు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకుడు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలో అయన అధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యను కాపాడుకుందాం,దేశాన్ని రక్షించుకుందాం, అనే అంశం పైన ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సును విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ విద్యను కాపాడుకునేందుకు. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ పై చర్చించేందుకు రాష్ట్ర సదస్సు గుంటూరు వేదిక రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ యు జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్, కళ్యాణ్ స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు

గుడిపల్లి పంచాయతీలో పల్లిబాట

విశాలాంధ్ర-బి. కొత్తకోట: మండలం గుడిపల్లి పంచాయతీలో సోమవారం తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారనాథరెడ్డి ఆదేశాలు మేరకుపల్లిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ పల్లె బాట కార్యక్రమంల మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని పంచాయతీలో పలు అభివృద్ధి పనుల వారం ప్రారంభోత్సవం చేశారు పంచాయతీలో జరపల్లి గుడిపల్లి మరో పల్లి తదితర గ్రామాలలో గడపగడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామాలలో మురికి నీటి కాలవలు సిమెంట్ రోడ్లు తదితర సమస్యలు ప్రజలు అధికారులకు విన్నవించగా అధికారులు ఉన్నత అధికారులకు నివేదిస్తామని ప్రజలకు తెలిపారు. ఎంపీపీ లక్ష్మీనరసింహ జడ్పిటిసి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ పంచాయతీల్లో ఉన్న గ్రామాలలో మౌలిక వసతులు సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుందని సమస్యలు ఉంటే అధికారుల ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు గ్రామాలలో ఎక్కువగా రెవెన్యూ హౌసింగ్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య ఎమ్మార్వో రఫీక్ మహమ్మద్ సర్పంచ్ గిరిజా రఘునాథరెడ్డి వెలుగు ఏపిఎం మురళి మాజీ ఎంపీపీ ఖలీల్ మహమ్మద్ పంచాయతీ కార్యదర్శి మానస ఎంఈఓ భీమేశ్వరరావు ఎంపీటీసీ ఎల్లప్ప బేరింగ్ సర్పంచు రమణ నాయకులు అమర్నాథ్ మగ్గాల భాస్కర్ అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలకు భారీగా తరలి వెళ్లిన లక్కిరెడ్డిపల్లి ఏపీ ఎన్జీవోలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఆగస్టు 21 22వ తేదీల్లో విజయవాడలో జరిగే ఏపీ ఎన్జీవో 21వ రాష్ట్ర మహాసభలకు ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా లక్కిరెడ్డిపల్లి తాలూకా యూనిట్ నుండి ఆదివారం రాత్రి లక్కిరెడ్డిపల్లి నుండి ప్రత్యేక బస్సు లో బయలుదేరి విజయవాడకు వెళ్లారు .ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేసి ఉద్యోగుల పట్ల తమ ప్రభుత్వం ఎంతో సానుకూలంగా ఉందని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి లక్కిరెడ్డిపల్లి తాలూకా ఏపీఎన్జీవో అధ్యక్షుడు కె.బలరామరాజు, కార్యదర్శి మల్లి రెడ్డి, యన్ . జి. వో నాయకులు రామకృష్ణ ,దేవదానం, విశ్వనాథ ,రవికుమార్ ఉమెన్ వింగ్ జిల్లా అధ్యక్షురాలు శాంతమ్మ మరియు లక్కిరెడ్డిపల్లి తాలూకా పరిధిలోని గాలివీడు ,రామాపురం, లక్కిరెడ్డిపల్లి, చక్రాయపేట మండలాల నుండి ఎన్జీవోలు భారీగా తరలి వెళ్ళి సమావేశం లో పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు:ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-పీలేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతున్నదని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.సోమవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పీలేరు పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్ట, ఎస్‌కేడి నగర్ ప్రాంతాలలో ఆయన ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు అందాయా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. అక్కడే నెలకొన్న కొన్ని సమస్యలను అక్కడే ఉన్న సచివాలయ, వాలింటర్ల,అధికారులు చేత అప్పటికప్పుడే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు వారి వారి స్వప్రయోజనాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.రానున్న ఎన్నికలలో మరోమారు వైసిపి ప్రభుత్వానికి బలపరిచి అధికారం ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి ఆయన తనియుడు జివి రాకేష్ రెడ్డి,జడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా,ఎంపీపిఆర్ఓ ఉదయ్ కుమార్, కంభం నరసింహ రెడ్డి,ఎస్ వి చలపతి,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై సత్వరం స్పందించండి

అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ విబి రాజ్ కమల్

విశాలంధ్ర -రాయచోటి క్రైమ్ : స్పందన ఫిర్యాదులపై సత్వరపు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ విబి రాజ్ కమల్ జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్ స్పందన(గ్రీవెన్స్ డే) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి, ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం చేకుర్చాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పందనకు కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన 60 మంది ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి బాధితుల సమస్యలను తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ 'స్పందన' కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం పరిష్కారం చూపాలని ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు.స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా ఫిర్యాది దారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించవలసిందిగా, తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందించవలసిందిగా అదనపు ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

2.30 లక్షల శాశ్వత ఉద్యోగాలను ఇచ్చిన ఘనత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వందే:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర -రాయచోటి క్రైమ్ : మహిళా పక్షపాతి సీఎం జగన్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి నియోజక వర్గం లోని సెర్ఫ్ వైఎస్ఆర్ క్రాంతి పథం ఉద్యోగుల ఆత్మీయ సమావేశం సోమవారం రాయచోటి పట్టణంలోని క్రాంతి పథం కార్యాలయంలో నిర్వహించారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలును లక్షాధికారులును చేవాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో పావలా వడ్డీ క్రింద ఋణాలు అందించారన్నారు.ఈ పథకం క్రిందక్ పనిచేసే ఉద్యోగులకు హెచ్ ఆర్ పాలసీని తీసుకువచ్చారన్నారు. వెలుగు పథకం సృష్టి కర్త తానే అని చెప్పుకునే చంద్రబాబు అటు సంఘాల మహిళలకు, అందులో పనిచేస్తున్న సిబ్బందికి మేలు చేసింది ఏమీలేదన్నారు. అదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పథకం నందు పనిచేసే ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. సంఘాల సభ్యులకు చెప్పిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికే మూడు విడతలు మాఫీ చేసి మరో విడత మాఫీ చేసేందుకు సిద్ధంగా ఉన్న మహిళా పక్షపాతి సీఎం జగన్ అని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్నారన్నారు. సెర్ఫ్ వైఎస్ఆర్ క్రాంతి పథం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, మినిమమ్ టైం స్కేల్ అందేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

సెర్ఫ్ వైఎస్ఆర్ క్రాంతి పథం ఉద్యోగులకు 23 శాతం పి ఆర్ సి అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు కృతజ్ఞతా భావంగా నియోజక వర్గంలోని వైఎస్ఆర్ క్రాంతి పథం ఉద్యోగులు సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎంఎల్ఏ కు ఘన సన్మానం

ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిని సెర్ఫ్ వైఎస్ఆర్ క్రాంతి పథం ఉద్యోగులు దుస్సాలువతో సత్కరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, కౌన్సిలర్ గౌస్ ఖాన్, డిఆర్డిఎ పిడి సత్యనారాయణ, డిపిఎంలు వేణుమాధవ్, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి , ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, అన్నమయ్య జిల్లా సెర్ఫ్ జేఏసీ కన్వీనర్లు సంజీవ రాజు, ఆనంద్ బాబు, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

గ్రీవెన్ సెల్ అర్జీదారులకు అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రతి సోమవారం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటిలోని జిల్లా కలెక్టరేట్,ఎస్ పి కార్యాలయా లకు వచ్చే గ్రీవెన్ సెల్ అర్జీదారులు, ప్రజలకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం నేటితో 33 వ వారానికి చేరుకుంది. వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ సౌజన్యంతో ఈ సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్, ఎస్ పి కార్యాలయా లకు గ్రీవెన్ సెల్ నిమిత్తం వచ్చిన అర్జీ దారులు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కేంద్రంలో ఆప్యాయత, ప్రేమగా కొసరి కొసరి కడుపు నిండేలా సేవకులు బోజనాలను వడ్డిస్తున్నారు. వారం వారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో దాతల సౌజన్యంతో గ్రీవెన్ సెల్ రోజున జిల్లావ్యాప్తంగా వచ్చే ప్రజలకు రుచికరమైన ,నాణ్యమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తుండడంపై హర్షం వ్యక్తం చేస్తూ అన్నదాతలూ సుఖీభవ అంటూ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తూ,దీవెనలు అందిస్తున్నారు. భోజనాల వడ్డింపలో కొత్తపల్లె ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను ప్రోత్సహిస్తున్న పీలేరు సబ్ రిజిష్టార్

ఇష్టారాజ్యంగా జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లు

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దళారులు లేనిదే దస్త్రం కదలని పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు వాపోతున్నారు. ఇష్టారాజ్యంగా అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాదు దళారులను సబ్ రిజిస్ట్రార్ ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. భూముల రిజిస్ట్రేషన్ ల కొరకు వినియోగదారులు స్వేచ్ఛగా వెళ్లే పరిస్థితి లేదని బినామీ స్టాంపు వెండర్లు, జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు లోపాయకారి ఒప్పందాలతో వినియోగదారులను జలగల్లా పీల్చుకొని తింటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ కోసం తమ భూముల విలువలో పర్సంటేజీల రూపంలో కార్యాలయంలో ప్రతి అధికారికి సమర్పించుకోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఫైలుకు చెప్పినంత చేతిలో పెడితే గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని లేకుంటే వినియోగదారులను ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యంఆర్‌సికి బీరువా వితరణ:ఎస్టీయూ

విశాలాంధ్ర-సుండుపల్లె : సుండుపల్లి యమ్.ఆర్.సి ఎంఈవో-2 రవీంద్రా నాయక్‌కి ఎంఈవో-1 వెంకటేష్ నాయక్ చేతుల మీదుగా రాష్ట్రోపాధ్యాయ సంఘం తరుపున రూ.15000లు బీరువాని వితరణగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో-1, బి .వెంకటేష్ నాయక్, ఎంఈవో-2 యమ్. రవీంద్ర నాయక్ మాట్లాడుతూ బీరువా ఇప్పించినందుకు ఎస్టీయూ సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం సేవలో, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఎస్టీయు నాయకులు రవీంద్రా రెడ్డి, ఆరిఫుల్లా మాట్లాడుతూ విద్యా అభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-1, బి.వెంకటేష్ నాయక్, ఎంఈవో-2 యమ్. రవీంద్రనాయక్, రాయవరం హెచ్ఎం అమ్మ నాయక్, ఎస్టీయూ నాయకులు రవీంద్రా రెడ్డి, ఆరిఫుల్లా, గణపతి, భీమ్లానాయక్, మణికంఠ ప్రసాద్, హుస్సేన్ పాల్గొన్నారు.

రెండు స్కూటర్లు ఢీ - ఒకరు మృతి

మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -రామాపురం: మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఎర్ర రెడ్డి గారిపల్లి దర్గాకు వెళ్లే క్రాస్ రోడ్ వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు స్కూటర్లు ఢీకొని పటాన్ గౌస్ ఖాన్ (55) మృతి చందగ మృతిని భార్య కు పఠాన్ అయిషా కు తలకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నీలకంఠరావుపేటకు చెందిన బేల్దారి గౌస్‌ఖాన్ జ్వరం వస్తూ ఉంటే ఆయన భార్య ఆహిషాలు రాయచోటికి వెళ్లి వైద్యం చేయించుకుని ఏపీ04 ఏసీ 9810 నెంబరు గల స్కూటర్లో రాయచోటి నుంచి నీలకంఠ రావు పేటకు వస్తూఉండగా మార్గమధ్యానికి ఎర్రమ రెడ్డి గారి పల్లి రోడ్డు దర్గా రోడ్డు క్రాస్రోడ్డు వద్దకు రాగానే నీలకంఠ రావు పేట కు చెందిన షేక్ దాదా పీర్ ఏపీ 39 ఆర్ 0 92 66 నెంబర్ గల స్కూటర్లో రాయచోటికి వెళ్తుండగా స్కూటర్లు ఎదురుగా వస్తున్న స్కూటర్ ఢీకొంది. ఈ సంఘటనలో గౌస్ ఖాన్ తన భార్య కు తీవ్ర గాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ ఆస్పత్రికి వెళుతుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. మృతిని భార్యకు తలపైతీవ్రంగా రక్త గాయం కావడంతో కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు. మృతునికి 5 మంది పిల్లలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

వైభవంగా ముత్తు మారమ్మ జాతర

అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్

విశాలాంధ్ర-నందలూరు :: అంగరంగ వైభవంగా శ్రీ ముత్తుమారమ్మ జాతర మహోత్సవం నిర్వహించారు. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లిలో కొలువైన శ్రీ ముత్తుమారమ్మ జాతరను ధర్మకర్త స్వామి ఎలుమలై ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పొంగళ్ళు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఇందులో భాగంగా నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎముక దుర్గయ్య నాయన పల్లి ఆదినారాయణ తుమ్మది శివశంకర్ పోమ్మల శివకుమార్ గోల్డ్ షాప్ రాజా. మట్టి బాబు అక్కి వెంకటరమణ మురళి పూజారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా సర్పంచ్ జంబు సూర్యనారాయణను ధర్మకర్త శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర- రాయ చోటి: సమతుల ఆహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి అన్నారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోటీన్లు, పిండి పదార్థాలు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు, నీరు అవసరమైన మోతా దులో తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు ప్రధానోపా ధ్యాయులు డాక్టర్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శంకరయ్య, సైన్స్‌ఉపాధ్యాయులు,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

రాయితీ ఉలవల పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం ఖరీఫ్ 2023 సీజన్లో 44శాతం విస్తీర్ణం మాత్రమే సాగులో ఉన్నది. ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితుల వలన వేరుశనగ వేసుకొని రైతులకు ప్రత్యామ్నాయ పంటగా మన ప్రభుత్వం ఉలవలు 80శాతం సబ్సిడీకి ఇస్తుందని పీలేరు మండల వ్యవసాయ అధికారిని రమాదేవి తెలిపారు .రైతులు 80శాతం సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

యర్రపురెడ్డి కుటుంబంతో కలవడమే నేరమా...?

మాజీ జెడ్‌పిటిసితో ఓ కార్యక్రమంలో పాల్గొన్నారని ప్రభుత్వ ఉద్యోగి బదిలీ

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలో యర్రపురెడ్డి కుటుంబం గత కొన్ని దశాబ్దాల నుండి మండల ప్రజలకు చేరువగా ఉంటూ వస్తున్నారు. మండలంలో ఎవ్వరికి ఏ కుటుంబానికి కష్టం వచ్చినా ఈ కుటుంబం వారి కష్టంలో పాలుపంచుకోవడం ఆనాటి బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు కొనసాగుతున్న ఆనవాయితీ. అయితే సుండుపల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పెద్ద మాదిగ పల్లెలో సోమవారం ఉదయం మాజీ జడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ రామాలయ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ జెడ్పిటిసి దేవుని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావడమే నేరంగా మారింది. పెద్ద మాదిగ పల్లెకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి సొంత ఊరిలో ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి దంపతులతో కలిసి పూజా కార్యక్రమంలో కూర్చున్నారు. ఆ కార్యక్రమానికి జయమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని సుండుపల్లె నుండి గాలివీడు మండలానికి బదిలీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. స్వయంగా ఓ అధికారి ఫోన్ చేసి ఆ ఉద్యోగిని బదిలీ చేస్తున్నట్లు సమాచారం అందివ్వడం సుండుపల్లెలో కలకలం రేపుతోంది. దేవుని కార్యక్రమానికి హాజరు అయితే ఓర్చుకోలేని కొంత మంది కుట్రపూరి త రాజకీయ నాయకు లు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు జోరుగా విమర్శలు వస్తున్నా యి. రాజకీయంగా యర్రపురెడ్డి కుటుంబాన్ని తుంగలో తొక్కేందుకు ఓ కుట్ర పూరిత రాజకీయం నడుస్తోందని ఆ గ్రామస్తులతో పాటు మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. దేవుని కార్యక్రమానికి హాజరైతేనే ఓ ఉద్యోగిని బదిలీ చేస్తే.. ఇక ఎవరైనా పెళ్లిళ్లకు లేదా ఇతర ప్రైవేటు కార్యక్రమాలకు ఆ కుటుంబాన్ని ఆహ్వానిస్తే వారి పరిస్థితి ఏమిటో... లేదా ఏకంగా ఉరితీస్తారేమో అన్నట్లుగా మండల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి దాపురించింది. ఈ కుట్ర పూరిత రాజకీయాలకు యర్రపురెడ్డి కుటుంబం

సమాధానం చెబుతుందా లేదా ఎప్పటిలాగే మౌనం వహిస్తుందా అనేది వేచి చూడాలి.

వికలాంగుల ఏడీ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టర్‌కి వికలాంగుల సంక్షేమ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వంగిమల రంగారెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ నెల 17వ తేదీన రాయచోటి ఏరియా ఆరు మండలాలలో నుండే వికలాంగులందరినీ రాయచోటి గర్ల్స్ స్కూల్ నందు ప్రోగ్రాం చేయడం జరిగింది. వికలాంగులకు సంబంధించిన పరిహారాలు ఇస్తామని ఆరు మండలాల నుంచి వికలాంగులందరినీ ఇక్కడికి రప్పించి ఆరు మండలాల వికలాంగులందరికీ కలిపి ఒక కౌంటర్ ఏర్పాటు చేశారు. సకలాంగుల మాదిరి వికలాంగులు కిలో నిలబడి ఈ టోకెన్లు తీసుకుంటారా? అని అక్కడ ఉన్న కొన్ని మండలాల ఎండిఓని ఈ రంగారెడ్డి ప్రశ్నించడం జరిగింది. ఈ కార్యక్రమం మాకు కూడా సరైన అవగాహన కల్పించకుండా చేశారు. అయితే అక్కడ ఉన్న ఎండిఓతో కలిసి ఏడీని అక్కడ పోయి ప్రశ్నించారు. కౌంటర్లు మండలానికి ఒకటి పెట్టి కార్యక్రమాలు చేయండి సార్ అంటే మాకు అంతా తెలుసు నువ్వు ఇక్కడి నుంచి పోవయ్యా నోరు మూసుకుని అని దురుసుగా మాట్లాడారు. ఏడి పదిమందితో ఎన్నుకోబడిన ఒక లీడర్ నే ఈ విధంగా అధికారి మాట్లాడినప్పుడు సామాన్యమైన వికలాంగులకు ఏమాత్రం ఈయన న్యాయం చేస్తాడని మేము అడుగుతున్నాం. గతంలో జరిగినటువంటి ప్రోగ్రాములు కూడా ఎన్నో అవకతవకలు చేసి వికలాంగులను అవమాన పరుస్తున్న ఏడి ఇటువంటి దుర్మార్గమైన ప్రవర్తనలు మానుకోవాలి అని ఇటువంటి ఏడి పైన కలెక్టర్ చర్య తీసుకుని రెండు జిల్లాలలో ఉన్న ఏడిని తమ అన్నమయ్య జిల్లాకు వద్దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఇక్కడ వచ్చినటువంటి వికలాంగులందరినీ కూడా తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నీళ్లు కానీ అన్నము కానీ ఏ సౌకర్యము కల్పించకుండా ఎండకు ఎంతో ఇబ్బందులు పెట్టడం జరిగింది. ఇటువంటి అధికారి పైన చర్య తీసుకుని మా కుటుంబానికే ద్రోహం చేస్తున్నటువంటి ఏడిని వనరుల నుంచి తొలగించి మాకు సరైన అధికారిని కల్పించాలని కలెక్టర్‌కి విన్నవించారు. తమకు న్యాయం చేయకుంటే వికలాంగులతో కలిపి వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో అందరూ కలిసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఆయన కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రామాపురం మండలం అధ్యక్షులు వెంకటయ్య తదుపరి వికలాంగులు పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ కరపత్రాల విడుదల

విశాలాంధ్ర-పీలేరు: ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్, సర్టిఫికేషన్ కరపత్రాలు విడుదల చేసినట్లు ఫోస్టాక్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అధికారి చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి అధ్యక్షతన కరపత్రాలను విడుదల చేశారని, ఆయన సమక్షంలోనే సర్టిఫికెట్లు పంపిణీ చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆహార భద్రతా సంస్థ ఎఫ్ ఎస్ ఏఐఎఫ్ఎస్ ఏ ఐ ఆదేశాల మేరకు ఫుడ్ సొసైటీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ ఆహార ఉత్పత్తిదారులు డీలర్లు వ్యాపారస్తుల కొరకు ఆహార భద్రతపై అవగాహన పెంచే లక్ష్యంతో ఆహార భద్రత ప్రమాణాల చట్టం ఆహార వ్యాపార నిర్వాహకులతో నియమాలు నిబంధనల గురించి శిక్షణ, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం కరపత్రాల కార్యక్రమం చేపట్టామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆహార భద్రత అందరి బాధ్యత అని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆహార వ్యాపారస్తులకు నిర్వహిస్తున్న ఈ శిక్షణకు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా చిరంజీవి మాటలాడుతు సర్టిఫికెట్స్ పొందడానికి వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా తానే దుకాణాల వద్దకు వెళ్లి రిజిస్టర్ చేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూనుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు మాజీ శాసనసభ్యులు జీవి శ్రీనాథ్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ భాష, యంగ్ స్టార్ మాజీ సర్పంచ్ ఏఎస్ హిమయున్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ కలీం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం అవినీతికి నిలయం

- అసైన్‌మెంట్ కమిటీలో అర్హులైన పేదలకు భూములివ్వాలి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలంలోని ప్రభుత్వ బంజరు భూములు వాస్తవంగా పేదలకు దళితులకు దక్కాల్సిన భూములు పెద్దలకు ఆర్థిక అంగబలం ఉన్న వారికి దక్కుతున్నాయని అట్లూరు తహశీల్దార్ కనబడుతున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులువీరశేఖర్, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం అట్లూరు తాహసీల్దార్ కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులు సీపీఐ ధర్నాకు మద్దతు తెలిపారు. మండలంలోని నల్లాయపల్లె గ్రామ పొలంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములకు నకిలీ పట్టాలు సృష్టించి వందల ఎకరాల భూములలో జేసీబీ, డోజర్లు పెట్టి భూములు చదును చేస్తుంటే రెవెన్యూ అధికారులు కళ్లు లేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులే దొంగల చేతికి తాళాలు ఇచ్చినట్లుగా వారి దగ్గర ముడుపులు తీసుకుంటున్నారు కాబట్టి కొంత మందికి మాత్రమే ప్రభుత్వ భూములు దక్కితే ఒప్పుకునే సమస్యే లేదన్నారు. అట్లూరు మండలంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉన్నాయి ఇతరులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాత్రికి రాత్రే ఆన్‌లైన్ చేస్తున్నారని అనుమతి పత్రాలు కూడా సృష్టిస్తున్నారని లక్షలాది రూపాయలు తీసుకొని అట్లూరు తాహసీల్దార్ కార్యాలయాన్ని అవినీతి కార్యాలయంగా మార్చిన ఘనత అట్లూరు తాహసీల్దార్‌కే దక్కుతుందని కలెక్టర్ స్పందించి అట్లూరు తాహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని అన్ని రాజకీయ పక్షాలు సీపీఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయం సచివాలయం పక్కన కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ భూములు రజకులు రెండు సెంట్ల స్థలం కావాలని అడిగితే ఒకే వ్యక్తికి 30 సెంట్లు కట్టబెట్టి 60 సెంట్లకు గోడకట్టారని వీరికి మీరు చూస్తుంటారని వారిపై సివిల్‌కేసులు ఎందుకు పెట్టరని వారికి మీకు లోపాయికారి ఒప్పందం ఉంది కాబట్టి అవినీతి సొమ్ములో అందరికీ భాగమేనని తహశీల్దార్ ప్రయత్నిస్తు న్నారన్నారు. మండలంలో జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలను వెలికితీయాలని త్వరలో జరగబోయే అసైన్‌మెంట్ కమిటీలో అర్హులైన పేదలకు మాత్రమే ప్రభుత్వ భూములు మంజూరు చేయాలని భూఆక్రమణలు, ఇంటి స్థలాలపై తాహసీల్దార్‌పై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ బద్వేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు బాలు, సహాయ కార్యదర్శి రాజు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు నరసింహ, నాగేష్, జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు రాజగోపాల్‌యాదవ్, జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్‌నరసింహులు యాదవ్, ఉపాధ్యక్షులు రమణయ్య యాదవ్, టీడీపీ బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రుషికేశవ, టీడీపీ నాయకులు మస్తాన్, వైసీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగులపై చిన్న చూపెందుకు.?

వికలాంగుల శిబిరములో కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు

విశాలాంధ్ర -రాయచోటి క్రైమ్ : రాయచోటి పట్టణం బాలికల పాఠశాల ఆవరణములో గురువారం రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం సంబేపల్లి గాలివీడు రాయచోటి రామాపురం లక్కిరెడ్డిపల్లె మండలాల నుంచి వచ్చిన వికలాంగులకు ప్రభుత్వ అధికారులు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ అధ్యక్షులు వంగిమల్ల రంగారెడ్డి ఆరోపించారు వికలాంగులు పలు ప్రాంతాల నుంచి అనేక ఇబ్బందులతో ఇక్కడికి రావడం జరిగింది అయితే ఈ పాఠశాల ఆవరణంలో వికలాంగులకు అవసరమైన పరికరాలు వాహనాలు కొరకు దరఖాస్తులు స్వీకరించారు . ఇక్కడికి హాజరైన వికలాంగుల కోసం కనీసం మంచినీరు టీ భోజనం కూడా ఏర్పాటు చేయకపోవడం పలు ఇబ్బందులకు ఎదుర్కొన్నారు అన్ని మండలాలకు కలిపి ఒకే కౌంటర్ ఏర్పాటు చేయడంతో ఆ కౌంటర్ వద్ద వికలాంగులు క్యూలో పడిగాపులు కాయాల్సి వచ్చింది. అధికారులు వికలాంగుల పట్ల ఇలా చిన్నచూపు చూడడం తగదన్నారు. 2016 వికలాంగుల చట్టం ప్రకారం అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ విషయం శిబిరంలో ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కిషోర్ బాబును అడగగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందన్నారు వివిధ మండలాలు వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో వికలాంగులు ఆటోలు బస్సుల ద్వారా పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొని ఇక్కడికి రావడం ఇక్కడ కనీస సౌకర్యాలు కల్పించకపోవడం వికలాంగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తాము వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కు ముఖ్యమంత్రికి తమ సంఘం తరఫున ఫిర్యాదు చేయనున్నట్లు రంగారెడ్డి తెలిపారు. త్వరలో ప్రజాసంఘాల ద్వారా ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు కూడా తెలిపారు.

యంజెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థులకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ఎం జె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ చివరి సంవత్సరం చదువు అభ్యసిస్తున్న విద్యార్థు లకు ఆ విభాగం జూనియర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ వీడ్కోలు సభ సమావేశంలో కళాశాల చైర్మన్ ఎం. పి.అవినాష్ రెడ్డి పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ చివరి సంవత్సరం పూర్తి అయిన తర్వాత ఎన్నో ఉన్నత ఆశయాలకు ఉన్నత శిఖరాలను ప్రత్యేక ఉన్నత, అత్యున్నత స్థానాలను పొందాలనుకున్న విద్యార్థులకు వారి గమ్యస్థానం ఉద్యోగ రూపకల్పనలో భాగస్వాములై తల్లిదండ్రులకు బాగా చూసుకోవాలని సూచించారు. ఈ ఏడాది క్యాంపస్ ప్లేస్మెంట్లో చాలామంది విద్యార్థులు ఎంపికయ్యారని మిగతా విద్యార్థులు కూడా బాగా చదివి ఉద్యోగాలు తెచ్చుకోవాలని ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి హితబోధ పలికారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి చంద్రశేఖర్, మనోహర్, వెంకటరమణ, ఆశ్రియభాను పాల్గొన్నారు.

మూడో విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తుల అహ్వానం

విశాలాంధ్ర-లింగాల: స్థానిక ఐటిఐ నందు మూడో విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించినట్లు ప్రిన్సిపల్ శాంతయ్య కోరారు. ఆయన మాట్లాడుతూ ఈ అడ్మిషన్లకు సంబంధించి ఈ నెల 27వ తేదీ నాటికి ఆన్‌లైన్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆ తర్వాత 28వ తేదీ ఆన్‌లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను అభ్యర్థులు వెరిఫికేషన్ చేయించు కోవాలన్నారు. అనంతరం ఈ నెల 30వ తేదీన అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు ఈ పంటలో వారి పేర్లను నమోదు చేయించుకోవాల్సి ఉందన్నారు. మండలంలోని కామసముద్రం, పెద్దకుడాల రైతు భరోసా కేంద్రాలలో జరుగుతున్న ఈ క్రాప్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ రాయితీలు, పంట నష్టపరిహారం తదితర వాటికి అర్హులవుతారన్నారు. రైతులు కూడా ఆర్‌బికెలలో పంట వివరాలను తెలియజేయాలన్నారు. నమోదు చేసుకున్న రైతుల వివరాలను తెలియజేయాలని సిబ్బందికి సూచించారు.

సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్

- గడప గడప కు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సోమవారం సంబేపల్లె మండలం రౌతుకుంట గ్రామంలో రెండవ రోజు ఉదయం 6 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, సర్పంచ్ హసీనా నూర్, ఎంపిటిసి భద్రయ్య, వివి ప్రతాప్ రెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బయన్న,మనోహర్ రెడ్డి, హరీష్ కుమార్ రెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. బాటవారిపల్లె, కుమ్మరపల్లె , పోతువాండ్లపల్లె,వంక అవతల హరిజనవాడలలో శ్రీకాంత్ రెడ్డి ప్రతి గడపకు వెళ్లివంక అవతల హరిజనవాడ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ,ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ఆప్యాయంగా ప్రజలును పలకరించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గడపగడప కు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందివ్వాలన్నదే జగనన్న ఆశయ మన్నారు.పారదర్శకంగా, ఆదర్శంగా జగన్ పాలన కొనసాగుతోందన్నారు.

గడప గడపలో శ్రీకాంత్ రెడ్డి కి జన నీరాజనం: ప్రతి ఇంటా ఘన స్వాగతం.. ఆత్మీయ ఆదరణ.. ఆప్యాయతతో కూడిన పలకరింపులతో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం రౌతుకుంట గ్రామంలో వేడుకగా కొనసాగింది. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిరాకతో ఊరూరా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్త స్థాయిలో తమ గడప వద్దకే చేరవేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండు మనసుతో ఆశీర్వదిం చింది. పింఛన్ల నుంచి ఫీజుల దాకా.. ఇళ్ల పట్టాల నుంచి అమ్మ ఒడి వరకు నాలుగేళ్లలోనే 99 శాతం హామీలను నెరవేర్చి ప్రజల చెంతకు చేరుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతు న్నాయి. లబ్ధిదారులకు సీఎం రాసిన లేఖలను ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి శ్రీకాంత్ రెడ్డి అందిం చారు. సమస్యలను తెలుసుకుంటూ అక్కడి కక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరి స్తుండ టంతో మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేశ్రీకాంత్ రెడ్డి కి ప్రజలు నీరాజనం పట్టారు. .గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలు వారికి ఘనంగా స్వాగతం పలుకుతున్నారు.అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకా లు అందకపోతే తన దృష్టికి తీసుకు రావాలని,అర్హులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సందర్శిస్తున్న ప్రతీ గడపలో ప్రజలను పేరు పెట్టీ మరీ పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి నాగిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నాగా రంజాన్ వలీ,మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సర్పంచులు ఆవుల వేణుగోపాల్ రెడ్డి,అంచల రామచంద్ర, వెంకట రమణ నాయక్,మోహన్ , దండు నాగభూషన్ రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, కాకులపల్లె రమణా రెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, వసంత శ్రీనివాసులు రెడ్డి, జయరామి రెడ్డి, నరసింహా రెడ్డి, సురేంద్రా రెడ్డి, గిరి ప్రతాప్ రెడ్డి షామీర్, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, అమరనాథ రెడ్డి,తిక్కమ్ ఆనంద్ రెడ్డి, వాయల్పాటి ఆనంద కుమార్ రెడ్డి,కిషోర్, మహేశ్వర, అలీ,వెంకటరమణ, బాబ్జాన్, ఆదెయ్య, మద్దిలేటి, సాయిపీర్, మహాదేవ రెడ్డి, తిమ్మయ్య, అల్తాఫ్, రెడ్డి,శేఖర్ రెడ్డి,స్కూల్ విజయ్ కుమార్ రెడ్డి, వేణు, సహదేవ రెడ్డి, శేఖర్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, భరత్ కుమార్ పాల్గొన్నారు.

రాఘవ అల్లాహ్ ప్రకాష్ ఆధ్వర్యంలో మహిళాశక్తి

విశాలాంధ్ర-కార్పొరేషన్ : సోమవారం 28వ డివిజన్ గాజులపల్లి రాఘవ అల్లా ప్రకాష్ ఆధ్వర్యంలో బెస్త వీధి కసాయి వీధి పూసల వీధి హబీబుల్లా స్వీట్ మండి బజార్లలో పరిధిలోని ప్రాంతాలలో మహిళ శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్జ్ వియస్ అమీర్‌బాబు ఆదేశాల మేరకు ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. టీడిపి నగర అధ్యక్షు రాలు సునీత ప్రధాన కార్యదర్శి పార్వతీపాల్గొని చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రిని చేయండి మహిళలు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలపై అనేక రకాల పన్నుల భారం వేసి ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. అనంతరం 28 వడివిజన్ ఇంచార్జ్ గాజులపల్లి రాఘవ మాట్లాడుతూ నివాస ప్రాంతాలలో ఎక్కువ మంది పేద ప్రజలు నివసిస్తున్నారని కరెంట్ బిల్లులు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని కరెంట్ బిల్లులు గతము కంటే ఎక్కువ రావడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ప్రజలూ ఆదరించి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని తప్పకుండా ప్రజా సమస్యల కోసం పనిచేస్తారని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకురాళ్ళు నిర్మలా దివాకర్ స్వర్ణలత, వరదకిరన్ కుమార్, 1వ డివిజన్ అంజీ సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి పెనుబాల ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

రాజంపేట యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఆకలిగొన్న వారికి అన్నం పెడితే దేవునికి దండంపెట్టినట్లు అని రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కడప-చెన్నై ప్రధాన రహదారిలోని కాశీవిశ్వేశ్వరయ్య దేవాలయం నందు చుక్కా వెంకటేష్ పేదలకు, యాచకులకు, భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి అమృతహస్తాలతో అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం చాలా గొప్పదని ఆకలిగొన్నవారికి అన్నం పెట్టడం శుభసూచికమని ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు రావాలని భక్తులకు, రాజకీయ నాయకులకు, వ్యాపారవేత్తలకు పిలుపునిచ్చారు. ఈ ఐదు శ్రావణ సోమవారాలు మా కార్యకర్తలతోనే శివాలయంలో అన్నప్రసాదం ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. అలాగే ఇది ప్రకృతి ఆహారమని ఎంతో సహజసిద్ధమైనదని రాగిసంగటి, శెనగకాయల పచ్చడి మేము నలభై ఏళ్ల క్రితం తినేవారమని ఇప్పుడు ఈ ఆధునిక యుగంలో ఇటువంటి ఆహారం కరువైందన్నారు. ఈ ఆహారం తింటే మనిషి ఆరోగ్యంగా శక్తివంతంగా ఉంటారని ప్రతి ఒక్కరూ రాగి సంగటి, శెనగకాయల పచ్చడి తినేలా అలవాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు నడింపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేసిన రెడ్డి అన్నప్రసాద కార్యక్రమానికి హాజరై అక్కడ కూడా భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. మలకాటిపల్లెలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై కార్యకర్తలు, మలకాటిపల్లె గ్రామస్తులతో సమావేశమై అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట నాయకులు దిలీప్, శివ, మనోహర్, రామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రమణ, హెచ్ఎన్9 టీవీ రిపోర్టర్ బిసి వెంకటసుబ్బయ్య, సీనియర్ జర్నలిస్టు బాలరాజు శివరాజు, సూర్య రిపోర్టర్ దాసరి శేఖర్,సూర్య విలేకరి ముస్తఫా, శివాలయం ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.